# హమారా వరంగల్

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 12

గురువారం 30 జూలై 2026


## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డికి 14 రోజుల రిమాండ్

**- ఉప్పరపల్లి కోర్టు తీర్పు, చంచల్‌గూడ జైలుకు తరలింపు!**




మహిళా ఐపీఎస్ వేధింపుల కేసులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డికి ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు ఉన్నాయి. హైదరాబాద్ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులు, దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న వివాదాస్పద ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎన్. ఉదయ్‌కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఆయనను రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆగస్టు 11 వరకు 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ కీలక తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాల

## తెలంగాణ ప్రాజెక్టులకు

# సుప్రీంకోర్టులో ఊరట

**- పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్‌కు గ్రీన్ సిగ్నల్!**

**తెలంగాణ ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో ఊరట - పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్‌కు గ్రీన్ సిగ్నల్!**



తెలంగాణలోని ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తుపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు సుప్రీంకోర్టులో అత్యంత భారీ ఊరట లభించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్, గౌరవెల్లి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్లపై దేశ సర్వోన్నత న్యాయస్థానం గురువారం సంచలన తీర్పు వెలువరించింది. వివాదాస్పద పర్యావరణ అనుమతుల అమలుకు అడ్డంకులు తొలగిపోవడంతో, రాష్ట్రంలో వేలాది ఎకరాలకు సాగునీరు మరియు కోట్లాది మందికి తాగునీరు అందించే ఈ కీలక ప్రాజెక్టుల నిర్మాణ పనులకు దారి సుగమమైంది.

**అనుమతులన్నీ చెల్లుబాటు**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 2021 నాటి కేంద్ర పర్యావరణ శాఖ కార్యనిర్వాహక మెమోరాండం ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే, గతంలో ఆ మెమోరాండం ఆధారంగా మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులో ఉంటాయని ధర్మాసనం స్పష్టమైన తీర్పునిచ్చింది. ఈ కీలక నిర్ణయంతో తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి నిర్మాణాలు పూర్తి చట్టబద్ధమైన రక్షణను పొందినట్లయింది. న్యాయస్థానాల ఆదేశాల కారణంగా ఇన్నాళ్లూ పనుల్లో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ ప్రాజెక్టులకు

మిగతా 2 లో..

## తెలంగాణలో 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్,



ఏపీలో ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

తెలంగాణలో భారీ వర్ష సూచన ఉన్న 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసి అప్రమత్తం చేసింది. ఏపీలోనూ కొన్ని జిల్లాల్లో బుధవారం మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

హైదరాబాద్: ఉత్తర తెలంగాణ ప్రాంతాలతో పాటు రాజధాని హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. జీహెచ్ఎంసీ పరిధిలో కురిసిన కుండపోత వర్షానికి రహదారులు జలమయమై వరద నీరు పొంగిపొర్లింది. దీంతో పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు మంగళవారం రాత్రి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం దక్షిణ ఝార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా పశ్చిమ-వాయవ్య దిశగా వెళ్లే అవకాశముంది. రుతుపవన ద్రోణి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో బుధవారం కూడా భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

ఈరోజు భారీ వర్షాలు కురవనున్న జిల్లాలకు ఎల్లో అలర్ట్

వాతావరణ శాఖ 10 జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' హెచ్చరికలు జారీ చేయగా, మిగిలిన జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడొచ్చని తెలిపింది. ఇక గురువారం, శుక్రవారాల్లో

మిగతా 2 లో..

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి విమర్శలు



### .. క్షమాపణ చెప్పాలని డిమాండ్

లోక్‌సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ, దేశ ప్రజలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి విమర్శలు.. క్షమాపణ చెప్పాలని డిమాండ్లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ పలుమార్లు 'ఇడియట్' వంటి పదాన్ని ఉపయోగించడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు.

ఇటీవలి విద్యార్థుల ఆందోళనలను రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం విఫలమైన నేపథ్యంలో, రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆధారరహిత విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోలేకపోవడం, వరుస ఎన్నికల పరాజయాలను జీర్ణించుకోలేకపోవడం వల్లే కాంగ్రెస్ నాయకత్వం వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులతో వారికి అర్థమయ్యే రీతిలో సంభాషించి ఆందోళనను శాంతియుతంగా ముగించేందుకు సహకరించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలను వాస్తవాలతో ఎదుర్కోలేక కాంగ్రెస్ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని ఆయన ఆరోపించారు.

ప్రధానమంత్రిపై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం అంటే ప్రజాస్వామ్య తీర్పును అవమానించడమేనని కిషన్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశ రాజకీయాలు ప్రజా సమస్యలు, అభివృద్ధి, పాలన, విధానాలపై నిర్మాణాత్మక చర్చల చుట్టూ సాగాలని, వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలకు తావు ఉండకూడదని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ..

**కేంద్రం తీరుపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు**



యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై రాహుల్ విమర్శలు గుప్పించారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని.. వారిని కేంద్రం అర్థం చేసుకోలేదన్నారు. అన్ని పార్టీలు విద్యార్థుల సమస్యలు అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ఆందోళలను బీజేపీ

మిగతా 2 లో..

## నల్ల సముద్రంలో నరకం..

**ఉక్రెయిన్ పోర్టులో క్షణక్షణం భయంతో వణికిపోతున్న భారతీయులు!**

రష్యా--ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం మరోసారి భారతీయుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. నల్ల సముద్ర తీరంలోని ఉక్రెయిన్ చోర్నోమోర్స్‌కీ ఓడరేవులో ఓ సరుకు రవాణా నౌకలో 13 మంది భారతీయ నావికులు సహా 15 మంది సిబ్బంది చిక్కుకున్నట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( వెల్లడించిందిరష్యా--ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం మరోసారి భారతీయుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. నల్ల సముద్ర తీరంలోని ఉక్రెయిన్ చోర్నోమోర్స్‌కీ ఓడరేవులో ఓ సరుకు రవాణా నౌకలో 13 మంది భారతీయ నావికులు సహా 15 మంది సిబ్బంది చిక్కుకున్నట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( వెల్లడించింది. ఓడరేవు పరిసరాల్లో కొనసాగుతున్న డ్రోన్, క్షిపణి దాడుల నేపథ్యంలో సిబ్బంది ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నారని నావికుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

'ఎంవీ అమీర్-1' అనే వాణిజ్య నౌక ప్రస్తుతం చోర్నోమోర్స్‌కీ పోర్టులో నిలిచిపోయింది. నౌకకు



మిగతా 2 లో..

## లోక్‌సభలో యాంటీ పేపర్

# లీక్ బిల్లుపై చర్చ..




అజిత్ దొవల్ అకస్మాత్తుగా పార్లమెంట్‌కు ఎందుకొచ్చారు ?

నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దొవల్ బుధవారం నాడు పార్లమెంట్‌కు రావడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. లోక్‌సభలో పేపర్ లీక్ పై జరుగుతోంది.

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జాతీయ భద్రతా సలహాదారు (చీూా) అజిత్ దొవల్ పార్లమెంట్‌కు చేరుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. బుధవారం నాడు లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై కీలక చర్చ జరుగుతోంది. మొదట ప్రతిపక్షాల ఆందోళనతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగా, యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ నడుస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ విషయంలో ఏం జరిగిందో

మిగతా 2 లో..

# హనుమకొండ డీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కమిటీలో నూతన బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు శుభాకాంక్షల వెల్లువ



హమారా వరంగల్ । హనుమకొండ

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కమిటీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులకు పలువురు నాయ కులు, కార్యకర్తలు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించే ఈ కమిటీలో అనుభవజ్ఞులైన నాయకు లకు అవకాశం లభించడం పార్టీకి మరింత బలాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ, పార్టీ భావజాలాన్ని గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు విస్తృతంగా చేర్చే దిశగా ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీ పట్ల అంకితభావం, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకత్వానికి ఈ నియామకం లభించడం అభినందనీయమని అన్నారు. మీడియా వేదికగా పార్టీ వైఖరిని ప్రజలకు చేరవేస్తూ, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో ఈ కమిటీ మరింత సమర్థంగా పనిచేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఈ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి నాయకుడికి హమారా వరంగల్ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ..

(మొదటి పేజీ తరువాయి..)

బీజేపీ ఎంపీలు తమ పిల్లలను అడగాలన్నారు. యువత సెంటిమెంట్ ను కేంద్రం గౌరవించాలని, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టవద్దని తన ప్రసంగంలో కేంద్రాన్ని కోరారు.

అజిత్ దోవల్ పార్లమెంట్‌కు చేరుకోగానే సోషల్ మీడియాలో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆయన మంత్రులకు ఏదైనా కీలకమైన భద్రతా అంశంపై సమాచారం ఇవ్వడానికి వచ్చారా లేక ఏదైనా సున్నితమైన అంశంపై కేంద్రాన్ని అలర్ట్ చేయనున్నారా అని చర్చ మొదలైంది. అయితే, ప్రస్తుతానికి అందుతున్న సమాచారం ప్రకారం అజిత్ దోవల్ పార్లమెంట్‌కు రావడం పూర్తిగా రూటీన్ విజిట్ అని తెలుస్తోంది. దోవల్ పార్లమెంట్‌కు రావడానికి ఎలాంటి ప్రత్యేక భద్రతా ఇన్‌పుట్ లేదా అత్యవసర సమావేశంతో సంబంధం లేదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

నేడు లోక్‌సభలో పలు కీలక బిల్లులపై చర్చ

లోక్‌సభ సవరించిన ఎజెండా ప్రకారం నేడు సభలో పలు ముఖ్యమైన బిల్లులపై చర్చించి ఆమోదింపజేయాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. వీటిలో యాంటీ పేపర్ లీక్ సవరణ బిల్లు, జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు, 2026తో పాటు సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే సవరణ బిల్లు ఉన్నాయి.

ఆలస్యంగా నమోదు చేయడానికి కొత్త నిబంధనలు

ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ఒకవేళ జననం లేదా మరణం నమోదు ఒకట్రెండేళ్లు ఆలస్యంగా జరిగితే, దానికి జిల్లా మేజిస్ట్రేట్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్‌డీఎం) లేదా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అనుమతి అవసరం. మరోవైపు, నమోదు రెండేళ్లకు పైగా ఆలస్యమైతే, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వుల తర్వాతే నమోదు చేయాలి. ఈ సవరణ ద్వారా నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న జనన, మరణాల రికార్డులను ఒకే సెంట్రల్ డిజిటల్ డేటాబేస్‌కు అనుసంధానం చేయనున్నారు.

ఆధార్, ఓటర్ ఐడీ పాస్‌పోర్ట్‌తో లింక్

ఇందులో సెంట్రల్ డేటాబేస్‌ను ఆధార్, ఓటర్ల జాబితా, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్ వంటి ప్రధాన ప్రభుత్వ పత్రాలతో కూడా అనుసంధానం చేస్తారు. దాంతో రికార్డుల పరిశీలన సులభతరం అవుతుంది. ప్రభుత్వ సేవలలో పారదర్శకత పెరుగుతుందని కేంద్రం చెబుతోంది. లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ సవరణ బిల్లుపై కూడా చర్చ కొనసాగుతుంది. ప్రభుత్వం ఈ బిల్లును సభ ఆమోదంపజేయాలని ప్రయత్నిస్తుంది.

సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్యను పెంచే బిల్లు

కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచడానికి సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతారు. న్యాయవ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడం, కేసులను వేగంగా పరిష్కరించడం లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొస్తుంది. కేంద్ర మంత్రి అమిత్ షా జనన మరణాల నమోదు సవరణ బిల్లును ప్రవేశపెడతారు

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డికి 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం ఉదయ్‌కృష్ణారెడ్డిని పోలీసులు చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు.

ట్రైనీ మహిళా ఐపీఎస్ తీవ్ర ఆరోపణలు

పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టు ప్రకారం.. ఉదయ్‌కృష్ణారెడ్డిపై తోటి మహిళా ఐపీఎస్ అధికారిణి తీవ్రమైన ఆరోపణలు చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ అయిన ఈ కేసు విచారణలో, నిందితుడు పలు మార్లు బాధితురాలిని లైంగికంగా వేధించాడని, అసభ్యకర మెసేజ్‌లు పంపడంతో పాటు తోటి అధికారుల వద్ద తీవ్రంగా అవమానించాడని తేలింది. ఆమె అనుమతి లేకుండా ప్రైవేట్ వీడియోలను చిత్రీకరించి, బెదిరింపులకు పాల్పడ్డాడని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పొందుపరిచారు.


పరారీ అయ్యేందుకు ప్రయత్నం

ఈ కేసు దర్యాప్తులో ఉదయ్‌కృష్ణారెడ్డి పోలీసులకు ఏమాత్రం సహకరించలేదని, ఉద్దేశపూర్వకంగా అరెస్టు నుంచి తప్పించుకునేందుకు యత్నించారని రిమాండ్ నివేదిక స్పష్టం చేసింది. తన ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యేందుకు ప్రయత్నించడంతో పాటు, అదుపులోకి తీసుకునే సమయంలో అధికారులపై తిరుగబడ్డారని అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించారని విచారణాధికారులు వెల్లడించారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తుడిచిపెట్టే లేదా బాధితురాలిని బెదిరించే అవకాశం ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు.

ఇప్పటికే సస్పెండ్ చేసిన ట్రైనింగ్ అకాడెమీ

కాగా, నేషనల్ పోలీస్ అకాడమీ అంతర్గత విచారణ కమిటీ కూడా ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అకాడమీలోని సిసిటివి ఫుటేజ్, డిజిటల్ ఆధారాలు పరిశీలించిన అనంతరం నిందితుడిపై నమోదైన ఆరోపణల్లో వాస్తవం ఉందని కమిటీ ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ అంతర్గత నివేదిక ఆధారంగా అకాడమీ యాజమాన్యం ఉదయ్‌కృష్ణారెడ్డిని ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. సాధారణ కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎంతో శ్రమించి ఐపీఎస్‌గా ఎంపికై సంచలనం సృష్టించిన ఉదయ్‌కృష్ణారెడ్డి.. ఇలా క్రిమినల్ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలుపాలు కావడం పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. భారతీయ న్యాయ సంహిత, సమాచార సాంకేతిక చట్టం కింద నమోదైన పలు సెక్షన్ల ప్రకారం నిందితుడిపై దర్యాప్తు వేగవంతం చేశామని పోలీసులు వెల్లడించారు.

# ఇక తెలంగాణలో సులభంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్




తెలంగాణ ప్రభుత్వం జీవో 172 ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవలను మీసేవలో అందుబాటులోకి తెచ్చింది. రేషన్ కార్డ్ ఐడీ ఆధారంగా రెండు రోజుల్లో అందజేస్తారు.

పౌర సేవలను మరింత సులభతరం చేసేందుకు మరియు కుటుంబ వివరాల ధ్రువీకరణను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖ ద్వారా జూలై 25, 2026న జీవో ఎంఎస్ నంబర్ 172 జారీ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ తెలంగాణ ఫ్యామిలీ రిజిస్టర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా పౌరులు తమ కుటుంబ వివరాలతో కూడిన అధికారిక ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ ను నేరుగా మీసేవ కేంద్రాలు , డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సులభంగా పొందే వీలు కలిగింది.

రేషన్ కార్డ్ నంబరే ఫ్యామిలీ ఐడీ

ఈ కొత్త విధానంలో పౌర సరఫరాల శాఖ పరిధిలోని ఆహార భద్రత కార్డు డేటాబేస్ నుండి కుటుంబ సభ్యుల వివరాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. ప్రతీ కుటుంబానికి కేటాయించే ఫ్యామిలీ రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నంబర్ , వారి రేషన్ కార్డ్ నంబర్‌తో సమానంగా ఉంటుంది. ఈ సర్టిఫికెట్‌లో కుటుంబ యజమాని పేరు, సభ్యుల పేర్లు, వారితో ఉన్న సంబంధం, వయస్సు, పుట్టిన తేదీ, లింగం, ఆధార్ వివరాలు , ప్రస్తుతం నివసిస్తున్న చిరునామా స్పష్టంగా నమోదు చేసి ఉంటారు.

దరఖాస్తు విధానం

ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కావాలనుకునే పౌరులు తమ సమీప మీసేవ కేంద్రం, అధికారిక పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబంలో నమోదైన వయోజనులు మాత్రమే ఈ ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసేందుకు అర్హులు. దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత తహసీల్దార్ డేటాను సరి చూసి డిజిటల్ సంతకంతో ఆమోదిస్తారు. దరఖాస్తు చేసిన 2 పని దినాల్లోనే డిజిటల్ సర్టిఫికెట్‌ను జారీ చేయాలని ప్రభుత్వం కాలపరిమితి విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

చట్టబద్ధత

ప్రభుత్వం ఈ జీవోలో ఒక ముఖ్యమైన స్పష్టతనిచ్చింది. ఈ ఫ్యామిలీ రిజిస్టర్ కేవలం ఆ కుటుంబ నిర్మాణ సమిష్టి వివరాలను తెలియజేసే రికార్డు మాత్రమే. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తి హక్కులు, చట్టబద్ధమైన వారసత్వ హక్కులు , ఆస్తుల యాజమాన్య హక్కులను నిర్ణయించదు. అలాగే కేవలం ఈ సర్టిఫికెట్ ఉన్నంత మాత్రాన సంక్షేమ పథకాల అర్హతలకు నేరుగా ప్రాతిపదిక కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సేవను సజావుగా అందించడానికి ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ ఎపిఐ ద్వారా మీసేవ ప్లాట్‌ఫామ్‌ను సివిల్ సప్లైస్ డేటాబేస్‌తో అనుసంధానించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో ఈ సేవల అమలును పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. వివిధ ప్రభుత్వ సేవలు, అధికారిక అవసరాల కోసం పదే పదే కుటుంబ ఆధారాలు సమర్పించాల్సిన శ్రమను తప్పించడమే లక్ష్యంగా ఈ కొత్త సర్టిఫికెట్ విధానం రూపుదిద్దుకుంది.

పూర్తి నివాస ధృవీకరణ పత్రం లేకపోవడం వల్ల చాలా మంది ఓటర్ల జాబితాలో ఓటు కోల్పోయే పరిస్థితుల్లో పడ్డారు. అందుకే ఇటీవల ఓవైసీ ఇలాంటి సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు వాటిని జారీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినట్లుగా కనిపిస్తోంది.

## మరణిస్తూ ఐదుగురికి ప్రాణం పోసిన మనోజ్ కుమార్!



రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన 25 ఏళ్ల పెంద్ర మనోజ్ కుమార్ తండ్రి శ్రీనివాస్ గారు పుట్టెడు దుఃఖంలోనూ ఎంతో గొప్ప మనసుతో తన కుమారుడి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఒక తండ్రిగా కొడుకుని కోల్పోయిన బాధ వర్ణనాతీతం.. కానీ, అదే బాధలో ఐదుగురి ఇళ్లల్లో వెలుగులు నింపిన ఆయన త్యాగం గొప్పది. మరణించినా జీవించేలా చేసే అద్భుతమైన మార్గం అవయవదానం. ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించడానికి ప్రతి ఒక్కరూ అవయవదానంపై ముందుకు రావాలి.

## రూ.1 కోటి రివార్డు ఉన్న మావోయిస్టు నేత అరెస్ట్

నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సంస్థ చివరి క్రియాశీల పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర కమిటీ సభ్యుడు మిసిర్ బేస్రాను జార్ఖండ్‌లోని ధన్‌బాద్ జిల్లా మనియాదిహ్ అటవీ ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. 66 ఏళ్ల మిసిర్ బేస్రాపై రూ.1 కోటి రివార్డు ప్రకటించారు. 1986లో మావోయిస్ట్ కమ్యూనిస్టు సెంటర్ (వీజజ)లో చేరిన ఆయన, 1989 నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. మావోయిస్టు కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించిన బేస్రా అరెస్టు భద్రతా దళాలకు కీలక విజయంగా భావిస్తున్నారు



## జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డి సస్పెండ్

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్

ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళని లొంగదీసుకుని శారీరకంగా వాడుకున్నట్టు నిర్ధారణ మహిళ వీడియోలు అడ్డం పెట్టుకొని డబ్బులు లాగినట్టు గుర్తించిన పోలీసులుకొన్ని రోజులపాటు ఒకే ఇంట్లో కలిసున్న ఇన్స్పెక్టర్ బాధిత మహిళమహిళను వదిలించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి

## హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన మాజీ కార్పొరేషన్ చైర్మన్లు

హమారా వరంగల్ । హైదరాబాద్



నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు బొల్లం సంపత్ కుమార్, కోలేటి దామోదర్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నను కలిసి వైద్యుల సూచనలు, చికిత్స పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా జీవితంలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

ఊపిరి పోశాయి. ఈ తీర్పు కేవలం భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులకు మాత్రమే వర్తిస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. గతంలో అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న కీలక ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ముప్పు లేదని తేల్చిచెప్పడంతో, రాష్ట్రవ్యాప్తంగా పనులు నిలిచిపోయిన రిజర్వాయర్లు, కెనాళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం కానుంది.

ఆఫీస్ మెమోరాండమ్‌లతో ఆపలేరు!

తీర్పు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ , చట్టాల అమలుపై సీజేఐ ధర్మాసనం అత్యంత కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం ఆఫీస్ మెమోరాండమ్‌లు లేదా కార్యనిర్వాహక ఉత్తర్వులతో చట్టాలను రూపుమాపడం లేదా భర్తీ చేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ముందస్తు పర్యావరణ అనుమతులు లేని ఏ నూతన ప్రాజెక్టుకూ పర్యావరణ రక్షణ చట్టాలకు విరుద్ధంగా మినహాయింపులు లేదా అనుమతులు మంజూరు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

తెలంగాణకు ఎంతో మేలు

సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పుపై తెలంగాణ ప్రజలు, ము ఖ్యంగా మహబూబ్‌నగర్, రంగా రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట ప్రాంతాల రైతాంగం తీవ్ర హర్షం వ్యక్తం చేస్తోంది. పర్యావరణ అనుమతుల వివాదం శాశ్వతంగా ముగియడంతో, నిధుల సమీకరణను వేగవంతం చేసి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నీటిపారుదల శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ తీర్పుతో తెలంగాణ సాగునీటి రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది.

## లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ..

(మొదటి పేజీ తరువాయి..)

నేతల పిల్లలు కూడా సమర్థించినట్లు చెప్పుకొచ్చారు. విద్యారంగం ఇప్పుడు ఖరీదైన వ్యాపారంగా మారిందని.. పేదలు విద్యకు దూరమవుతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమంటున్నారో లైవ్‌లో చూడండి.

## నల్ల సముద్రంలో నరకం..


(మొదటి పేజీ తరువాయి..)

సమీప ప్రాంతాల్లో వరుసగా డ్రోన్, క్షిపణి దాడుల ముప్పు కొనసాగుతోందని, ఏ క్షణంలోనైనా ప్రత్యక్ష దాడి జరిగే ప్రమాదం ఉందని సంఘం తెలిపింది. సిబ్బంది తీవ్ర భయాందోళనల మధ్య రోజులు గడుపుతున్నారని పేర్కొంది. నౌకలో చిక్కుకున్న భారతీయ నావికుల భద్రతను వెంటనే నిర్ధారించాలని, వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వం, నౌక యజమానులు, నౌక జెండా దేశ అధికారులు, సంబంధిత సంస్థలను కోరింది. సంఘర్షణ ప్రాంతాల్లో పనిచేస్తున్న భారతీయ నావికులను రక్షణ లేకుండా వదిలేయరాదని విజ్ఞప్తి చేసింది. సిబ్బంది పరిస్థితిని తెలియజేస్తూ నావికుల సంఘం ఓ వీడియోను కూడా విడుదల చేసింది. అందులో నౌక చుట్టుపక్కల ప్రాంతంలో పొగలు కమ్ముకున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఓడరేవు పరిసరాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఈ దృశ్యాలు ప్రతిబింబిస్తున్నాయని సంఘం పేర్కొంది.

## హెల్త్

# డెంగ్యూ జ్వరం వస్తే ప్లేట్‌లెట్లు ఎప్పుడు తగ్గుతాయ్..





### - రక్తంతోపాటు ఈ సంకేతాలు యమడేంజర్

ముసురు పట్టింది.. వర్షాలు కురుస్తున్నాయి.. అయితే, వర్షాల కారణంగా నీరు నిలిచిపోయి, దోమల సంఖ్య వేగంగా పెరుగుతుంది. ఈ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం కూడా గణనీయంగా పెరుగుతుంది. డెంగ్యూ అనేది ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. దీనివల్ల అధిక జ్వరం, తలనొప్పి, ఒళ్ళు, కీళ్ల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి, నీరసం వంటి లక్షణాలు కలుగుతాయి. కొన్ని సందర్భాల్లో, సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి తీవ్రరూపం దాల్చవచ్చు..

ప్రజలకు డెంగ్యూ వచ్చినప్పుడు, వారి ప్లేట్‌లెట్ల సంఖ్య ఒక ప్రధాన ఆందోళనగా ఉంటుంది. ప్లేట్‌లెట్లు ఎప్పుడు తగ్గడం మొదలవుతాయి. ఏ సంఖ్యను సాధారణంగా పరిగణిస్తారు. ప్రమాదం ఎప్పుడు పెరగవచ్చు అని చాలా మంది ఆశ్చర్యపోతుంటారు. అయితే, ప్రతి రోగిలో ప్లేట్‌లెట్లు ఒకే విధంగా తగ్గవు, కేవలం వాటి సంఖ్యను బట్టి వ్యాధి తీవ్రతను నిర్ధారించలేము. అందువల్ల, కచ్చితమైన సమాచారం కలిగి ఉండటం చాలా కీలకం. డెంగ్యూలో ప్లేట్‌లెట్లు ఎప్పుడు తగ్గుతాయి, ఏ సంకేతాలను గమనించాలి, అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి..? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

**డెంగ్యూలో ప్లేట్‌లెట్లు ఎప్పుడు తగ్గడం మొదలవుతాయి?**

యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ప్రకారం.. డెంగ్యూలో ప్లేట్‌లెట్ కౌంట్స్ సాధారణంగా వ్యాధి సోకిన మూడవ నుండి ఏడవ రోజు మధ్య తగ్గడం ప్రారంభమవుతుంది. ఈ కాలం తరచుగా జ్వరం తగ్గుముఖం పట్టే సమయంతో ఏకీభవిస్తుంది. దీనిని వ్యాధి క్లిష్టమైన దశ అని కూడా అంటారు. ఈ సమయంలో రోగి పరిస్థితిని పర్యవేక్షించడం చాలా కీలకం.. ఎందుకంటే కొంతమంది వ్యక్తులలో ప్లేట్‌లెట్ కౌంట్స్ వేగంగా పడిపోవచ్చు.

అయితే, ఇది ప్రతి రోగిలోనూ తప్పనిసరిగా జరగదు. కొంతమందిలో ప్లేట్‌లెట్ కౌంట్ క్రమంగా తగ్గుతుంది.. మరికొందరిలో చెప్పుకోదగిన మార్పులు కనిపించవు. అందువల్ల, అవసరమైనప్పుడు క్రమం తప్పకుండా జదీజ, ప్లేట్‌లెట్ కౌంట్ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తారు. ఈ సమయంలో రోగికి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే, వారు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.

**సాధారణంగా ఎన్ని ప్లేట్‌లెట్లు ఉండాలి ప్రమాదం ఎప్పుడు పెరుగుతుంది?**

ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిలో, ప్లేట్‌లెట్ల సంఖ్య సాధారణంగా ప్రతి మైక్రోలీటర్ రక్తానికి 150,000 నుండి 450,000 వరకు ఉంటుంది. డెంగ్యూ వచ్చినప్పుడు ఈ సంఖ్య తగ్గవచ్చు.. కానీ ఇది ఎల్లప్పుడూ తీవ్రమైన పరిస్థితిని సూచించదు. వైద్యులు కేవలం ప్లేట్‌లెట్ల సంఖ్యనే కాకుండా, రోగి మొత్తం పరిస్థితిని, ఇతర లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

ప్లేట్‌లెట్లు వేగంగా పడిపోతూ, ముక్కు లేదా చిగుళ్ల నుండి రక్తస్రావం, మూత్రంలో లేదా మలంలో రక్తం, చర్మంపై ఎరుపు-నీలి మచ్చలు, తీవ్రమైన కడుపు నొప్పి, నిరంతర వాంతులు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**ఈ 5 సంకేతాల పట్ల వెంటనే అప్రమత్తంగా ఉండండి**

డెంగ్యూకి సంబంధించిన కొన్ని లక్షణాలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. వాటిలో నిరంతర తీవ్రమైన కడుపు నొప్పి, తరచుగా వాంతులు, ముక్కు లేదా చిగుళ్ళ నుండి రక్తస్రావం, తీవ్రమైన నీరసం లేదా నిస్సత్తువ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి ఉంటాయి. అంతేకాకుండా, రోగిలో అశాంతతత్వం కనిపించినా, చేతులు కాళ్లు చల్లబడినా, లేదా తల తిరిగినా, వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇటువంటి లక్షణాలు తీవ్రమైన అనారోగ్యాన్ని సూచించవచ్చు. వాటికి తక్షణ చికిత్స అవసరం.

**ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటం ఒక్కటే ప్రమాదానికి సంకేతమా?**

లేదు, ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటం ఒక్కటే తీవ్రమైన పరిస్థితిని సూచించదు. కొన్నిసార్లు, ప్లేట్‌లెట్లు గణనీయంగా తక్కువగా ఉన్నప్పటికీ రోగులు సాధారణంగానే ఉంటారు, అయితే కొన్ని సందర్భాల్లో, ప్లేట్‌లెట్లు అంత తక్కువగా లేనప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించవచ్చు. అందువల్ల, వైద్యులు రోగి యొక్క రక్తపోటు, నిర్జలీకరణం, రక్తస్రావ సంకేతాలు, ఇతర పరీక్ష ఫలితాలను కూడా చూస్తారు. అందుకే డెంగ్యూ విషయంలో కేవలం ప్లేట్‌లెట్ కౌంట్‌ను బట్టి మాత్రమే భయపడటం లేదా చికిత్సను నిర్ణయించడం మంచిది కాదు.

**డెంగ్యూలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉంటే ఏమి చేయాలి?**

డెంగ్యూ కారణంగా ప్లేట్‌లెట్లు తగ్గడం మొదలైతే, కంగారు పడకుండా మీ డాక్టర్ సలహాను పాటించండి. డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోండి.. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, సూప్, ఇతర ద్రవపదార్థాలు తీసుకుంటూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోండి. మీ డాక్టర్ సూచించిన విధంగా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోండి. మీ డాక్టర్‌ను సంప్రదించకుండా ఎలాంటి మందులు వాడకండి. మీకు రక్తస్రావం, తీవ్రమైన కడుపు నొప్పి, నిరంతర వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. సకాలంలో చికిత్స పొందడం వల్ల తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

# రోజుకు ఐదారు సార్లు టీ లాగిస్తున్నారా?..



మనదేశంలో చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ తాగనిదే రోజు గడవదు. అలసటగా అనిపించినా, తలనొప్పి వచ్చినా లేదా ఫ్రెండ్స్‌తో ముచ్చట్లు పెట్టినా సరే కప్పు టీ ఉండాల్సిందే. అయితే, పరిమితికి మించి రోజుకు పదే పదే టీలు తాగడం వల్ల శరీరానికి తీవ్రమైన నష్టం జరుగుతుందనేది నగ్న సత్యం. టీలో ఉండే కెఫిన్, టానిన్లు అధిక చక్కెర వల్ల అసిడిటీ, నిద్రలేమి మానసిక ఆందోళన వంటి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.ఒకవేళ మీరు కేవలం 30 రోజుల పాటు క్రమం తప్పకుండా తాగే టీని పూర్తిగా పక్కన పెడితే, మీ శరీరంలో మరియు ఆరోగ్య స్థితిలో ఊహించని అద్భుతమైన మార్పులు వస్తాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరి నెల రోజుల పాటు టీ తాగడం మానేస్తే శరీరంలో కలిగే ఆ అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.

1. ప్రశాంతమైన గాఢమైన నిద్ర టీలో ఉండే కెఫిన్ నరాల వ్యవస్థను నిరంతరం ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల రాత్రి వేళల్లో సరిగ్గా నిద్రపట్టకపోవడం లేదా నిద్ర మధ్యలోనే మెలకువ రావడం జరుగుతుంది. నెల రోజుల పాటు టీ మానేయడం వల్ల శరీరంలోని కెఫిన్ ప్రభావం తగ్గి, నిద్రను ప్రేరేపించే 'మెలటోనిన్' హార్మోన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనితో ప్రశాంతమైన, గాఢమైన నిద్ర మీ సొంతమవుతుంది.

2. గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యల నుండి ఉపశమనం టీలో ఉండే టానిన్లు ఆమ్ల గుణాలు పొట్టలో యాసిడ్ ఉత్పత్తిని పెంచుతాయి. ముఖ్యంగా పరగడుపున టీ తాగడం వల్ల కడుపులో మంట, గ్యాస్, అల్సర్లు మరియు అజీర్తి వేధిస్తాయి. 30 రోజులు టీకి దూరంగా ఉండటం వల్ల పొట్టలోని లైనింగ్ కోలుకుని, జీర్ణక్రియ సమర్థవంతంగా మెరుగుపడుతుంది.

3. మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గడం టీ ఎక్కువగా తాగడం వల్ల రక్తంలో 'కోర్టిసాల్' అనే స్ట్రెస్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది అనవసర భయం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆందోళన చిరాకుకు దారితీస్తుంది. టీ తాగడం ఆపేస్తే నరాలు శాంతించి, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

4. దంతాల ఆరోగ్యం మెరుపు టీలో ఉండే టానిన్ల వల్ల పళ్లపై పచ్చటి లేదా గోధుమ రంగు మరకలు పడతాయి. అలాగే టీలోని చక్కెర దంత క్షయానికి కారణమవుతుంది. టీని మానేయడం వల్ల దంతాలు తెల్లగా, ఆరోగ్యకరంగా మారడమే కాకుండా నోటి దుర్వాసన తగ్గుతుంది.

5. ఐరన్ మరియు క్యాల్షియం శోషణ పెరగడం మనం తినే ఆహారంలో ఉండే ఐరన్ (రక్తం పెరిగే పోషకం) మరియు క్యాల్షియంలను శరీరం పీల్చుకోకుండా టీలోని కాంపౌండ్లు అడ్డుకుంటాయి. టీ తాగడం ఆపినప్పుడు శరీరంలో ఐరన్ శోషణ పెరిగి అనీమియా (రక్తహీనత) తగ్గుతుంది, ఎముకలు దృఢంగా మారతాయి.

6. సరైన హైడ్రేషన్ మరియు మెరుగైన చర్మ సౌందర్యం కెఫిన్ డ్యూరెటిక్‌గా పనిచేసి శరీరం నుండి నీటిని త్వరగా బయటకు పంపుతుంది. టీని మానేసి తగినంత నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉండి, చర్మంపై ముడతలు తగ్గి కాంతివంతంగా మారుతుంది.ప్రారంభంలో ఎదురయ్యే సవాళ్లు : టీని ఒక్కసారిగా మానేసిన మొదటి 2-3 రోజులు స్వల్పంగా తలనొప్పి, అలసట, లేదా చిరాకు వంటి 'విత్‌డ్రాయల్ లక్షణాలు' కనిపించవచ్చు. అయితే ప్రత్యామ్నాయంగా గోరువెచ్చని నీరు, కొబ్బరి నీళ్లు, లేదా హెర్బల్ గ్రీన్ టీ తాగడం ద్వారా ఈ సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు.

## బిజినెస్

# దేశంలో వేగంగా పెరుగుతున్న కుబేరుల సంఖ్య





**ఢిల్లీ :** భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ (ఏ్) 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ఏ్ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు.గత కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్‌ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. అయితే ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ గణాంకాలు బిలియనీర్లకు సంబంధించినవి కావని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలో బిలియనీర్‌కు నిర్దిష్టమైన చట్టపరమైన నిర్వచనం లేదు. అందువల్ల తమ ఐటీఆర్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది. రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారి గణాంకాలు:

2025-26లో 576 మంది రూ.100 కోట్లకుపైగా ఆదాయం ఉన్నవారు ఉన్నారు.

ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది.పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్‌కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి బదులుగా, దేశంలోని అత్యధిక ఆదాయం సంపాదించేవారికి ప్రత్యామ్నాయంగా, రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించే పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను రిటర్న్ డేటాపై ఇది ఆధారపడింది.

**పన్ను వసూళ్లు కూడా పెరిగాయి:**

100 కోట్ల క్లబ్ ఆవిర్భావం ప్రభుత్వానికి ఒక సానుకూల సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఎక్కువ ఆదాయ ప్రకటనలు రావడం వల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు, మూలధన వ్యయాల కోసం ప్రభుత్వానికి మరిన్ని వనరులు సమకూరుతాయి.

# స్పీడ్ పోస్ట్ పంపిస్తున్నారా..?

### - ఆగస్ట్ 1 నుంచి కొత్త ఛార్జీలు




**ఢిల్లీ :** పోస్టాఫీస్ వినియోగదారులకు బిగ్ షాక్ తగిలింది. స్పీడ్ పోస్ట్ ఛార్జీలు మారాయి. ఆగస్ట్ 1వ తేదీ నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. 24 గంటలు, 48 గంటల స్పీడ్ పోస్ట్ సేవలకు సంబంధించి కొత్త నిబంధనలు పోస్టల్ శాఖ విడుదల చేసింది. సాధారణ వినియోగదారులకు ఛార్జీల్లో ఎలాంటి మార్పులు లేనప్పటికీ.. బల్క్ వినియోగదారులకు కొత్త రేట్లను ప్రవేశపెట్టింది. అలాగే డాక్యుమెంట్స్ కేటగిరీలో దేనిని పరిగణిస్తారు.. ? పార్శిల్‌గా దేనిని పరిగణిస్తారు? అనే విషయాలపై స్పష్టత ఇచ్చింది. దీని వల్ల అధిక ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదు. పోస్టల్ శాఖ విడుదల చేసిన కొత్త గైడ్‌లైన్స్ ఏంటనేది ఒకసారి చూద్దాం.ఈ కొత్త నిబంధనల ప్రకారం ఎలాంటి వాణిజ్య విలువ లేని వస్తువులను పత్రాలుగా పరిగణిస్తారు. ఉత్తరాలు, ముద్రిత సామాగ్రి, అధికారిక పత్రాలు, వెల్కమ్ కిట్‌లు, పాస్ బుక్‌లు, బ్యాంక్ స్టేట్‌మెంట్స్, డెబిట్, క్రెడిట్ కార్డులు, బ్యాంకులు పంపే ఇతర సమాచారాల డాక్యుమెంట్స్ వంటివి ఈ కేటగిరీలో ఉంటాయి. ఇక ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, పాస్‌పోర్ట్‌లు, ఓటర్ ఐడి కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లతో సహా ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రాలు కూడా ఈ వర్గం కిందకు వస్తాయి. 500 గ్రాముల వరకు బరువున్న వాణిజ్యేతర ఎన్వలప్‌లు లేదా ప్యాకెట్లను డాక్యుమెంట్ల కేటగిరీలో పంపవచ్చని ఇండియా పోస్ట్ స్పష్టం చేసింది. గ్రీటింగ్ కార్డులు, రాఖీ ఎన్వలప్‌లు, ఇతర వ్యక్తిగత వాణిజ్యేతర ఉత్తర ప్రత్యుత్తరాల వంటివి డాక్యుమెంట్ల కేటగిరీలో ఉంటాయి.అయితే వాణిజ్య విలువ కలిగిన ఏ వస్తువునైనా లేదా అమ్మకానికి ఉద్దేశించిన ఉత్పత్తులను లేదా సరుకులను ఇకపై పార్శిల్‌గా పరిగణిస్తారు. రిటైల్ వినియోగదారులకు ప్రస్తుత స్పీడ్ పోస్ట్ టారిఫ్‌లో ఎలాంటి పెద్ద మార్పులు చేయలేదు. కొత్త 24 గంటల స్పీడ్ పోస్ట్ సర్వీస్ కింద 50 గ్రాముల వరకు బరువున్న పత్రాలను పంపే వినియోగదారులు స్థానిక డెలివరీకి రూ. 38, దేశంలోని ఇతర ప్రాంతాలకు డెలివరీల కోసం రూ. 94 (జీఎస్టీ అదనం) చెల్లించాల్సి ఉంటుంది. రవాణా చేసే వస్తువుల బరువు, గమ్యస్థానాన్ని బట్టి ఛార్జీలు పెరుగుతాయి. 51-250 గ్రాముల బరువున్న పత్రాలకు రూ. 118 నుండి రూ. 154 వరకు ఛార్జీలు వర్తిస్తాయి, అయితే 251-500 గ్రాముల బరువున్న వాటికి రూ. 140 నుండి రూ. 186 వరకు ఖర్చవుతుంది. అధిక పరిమాణంలో మెయిల్ పంపే సంస్థల కోసం ఇండియా పోస్ట్ ప్రత్యేక బల్క్ ధరలను ప్రకటించింది. 24 గంటల స్పీడ్ పోస్ట్ సేవను ఉపయోగించే బల్క్ కస్టమర్లు కేటగిరీ , గమ్యస్థానాన్ని బట్టి రూ. 38 నుండి రూ. 100 వరకు చెల్లిస్తారు. 48-గంటల స్పీడ్ పోస్ట్ సేవకు రూ. 48 నుండి రూ. 72 వరకు ఖర్చవుతుంది. 48 గంటల స్పీడ్ పోస్ట్ సేవను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు బరువు, డెలివరీ ప్రదేశాన్ని బట్టి రూ. 61 నుండి రూ. 121 వరకు చెల్లిస్తారు.

హమారా వరంగల్
తెలుగు దినపత్రిక
గురువారం 30 జూలై 2026


# ఈ ఫొటోలో ఉన్న అమ్మడిని గుర్తుపట్టారా.?



ఒకప్పుడు తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాలతో చక్రం తిప్పిన హీరోయిన్ ఆమె. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. ఆ తర్వాత హీరోయిన్ గా సౌత్ ఇండస్ట్రీని ఏలేసింది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన ఒకటి రెండు చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. అప్పట్లో గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే అగ్ర స్థానంలో దూసుకుపోయిన ఈ హీరోయిన్.ఒకప్పుడు తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాలతో చక్రం తిప్పిన హీరోయిన్ ఆమె. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. ఆ తర్వాత హీరోయిన్ గా సౌత్ ఇండస్ట్రీని ఏలేసింది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన ఒకటి రెండు చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. అప్పట్లో గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే అగ్ర స్థానంలో దూసుకుపోయిన ఈ హీరోయిన్.ఇప్పటికీ చేతినిండా సినిమాలతో యాక్టివ్ గా ఉంటుంది. కమల్ హాసన్, రజినీకాంత్ లాంటి స్టార్ హీరోలతో నటించింది ఆ అందాల తార. ఆ మధ్య కమల్ తో ఆమె చేసిన లిప్ లాక్ సీన్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకూ ఈ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఆమె పేరు అభిరామి. అసలు పేరు దివ్య గోపీ కుమార్. కేరళలోని త్రివేండ్రంలో జన్మించిన ఆమె.. 1995లో కథాపురుషన్ సినిమాతో మలయాళీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది.మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో వరుస అవకాశాలు అందుకుంది. దివంగత నటుడు శ్రీహరి హీరోగా నటించిన థాంక్యూ సుబ్బారావ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత చార్మినార్ అనే సినిమాలో కనిపించింది. కానీ వేణు తొట్టెంపూడి జోడిగా చెప్పవే చిరుగాలి సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఇందులో ఆమె నటనకు ఆడియన్స్ ఫిదా అయ్యారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైన అభిరామి..కొన్నాళ్లకే రీఎంట్రీ ఇచ్చింది. ఎక్కువగా తమిళం, కన్నడ భాషలలో నటించిన ఆమె.. ఇప్పుడిప్పుడే తెలుగులోకి రీఎంట్రీ ఇస్తుంది. మొన్నామధ్య కమల్ హాసన్, డైరెక్టర్ మణిరత్నం కాంబోలో వచ్చిన థగ్ లైఫ్ చిత్రంలో నటించింది. ఈ సినిమాలో కమన్, అభిరామికి మధ్య వచ్చిన లిప్ లాక్ సీన్ వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే.

# ఆ హీరో కల్మషం లేని పసిబాలుడు

- ఎమోషనల్ అయిన నటుడు



తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు మురళీధర్ గౌడ్ తన ఆసక్తికరమైన జీవిత ప్రయాణాన్ని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం, రిటైర్మెంట్, ఆ తర్వాత నటనలోకి ప్రవేశం గురించి చెప్పుకొచ్చారు. అలాగే ఓ స్టార్ హీరోతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.బలగం చిత్రంతో ప్రేక్షకులకు చేరువైన నటుడు మురళీధర్ గౌడ్. ఆతర్వాత వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు మురళీధర్ గౌడ్. భగవంత్ కేసరి సినిమా విజయోత్సవ సభలో నందమూరి బాలకృష్ణ గారితో తన అనుభవాలు, సినీ ప్రయాణం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. విద్యుత్ బోర్డులో పనిచేసి రిటైర్ అయిన తర్వాత నటుడిగా మారాలనే తన ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు మురళీధర్ గౌడ్. సినీ రంగం పెద్దదని, పరిచయాలు లేని వ్యక్తిగా అవకాశాల కోసం ఎలా ప్రయత్నించాలో తెలియక మొదట సీరియల్స్ వైపు వెళ్ళినట్లు తెలిపారు. అక్కడ కొంతమంది తనలోని ప్రతిభను గుర్తించి సినిమాల్లో ప్రయత్నించమని సలహా ఇవ్వడంతో, అది తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని వివరించారు.సినిమా అవకాశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో భగవంత్ కేసరి వంటి అపురూపమైన అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని మురళీధర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ చిత్రం తన జీవితానికి గొప్ప మలుపునిచ్చిందని, భగవంతుడు తనకు అందించిన కానుకగా అభివర్ణించారు. భగవంత్ కేసరి విజయోత్సవ సభలో తన మనసులోని భావాలను పూర్తిగా వ్యక్తం చేయలేకపోయానని, బాలకృష్ణ గారి గురించి, ఇతరుల గురించి చెప్పదలుచుకున్న ఎన్నో విషయాలు ఉన్నప్పటికీ చెప్పలేకపోతున్నానని ఎమోషనల్ అయ్యారు. మురళీధర్ గౌడ్ బాలకృష్ణ గారితో తన ప్రత్యేక అనుబంధాన్ని వివరించారు. బాలకృష్ణ గారి ఆత్మీయత తనను ఎంతగానో కదిలించిందని తెలిపారు.మొదటిసారి బాలకృష్ణ గారితో సెట్‌లో సన్నివేశం ఉన్నప్పుడు, బయట ఆయన గురించి విన్న కొన్ని నెగటివ్ మాటల వల్ల కొద్దిగా భయం, సంకోచం కలిగిందని అన్నారు. అయితే, తాను నమస్కారం చేయగానే బాలకృష్ణ గారు లేచి నిలబడటం, "అన్నా రండి, కూర్చోండి" అని ఆత్మీయంగా పలకరించడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పారు. అప్పటి నుంచి ఆయనపై ఉన్న అపోహలు తొలగిపోయాయని, ఆయన నిజంగా కల్మషం లేని, ఆరేళ్ళ పసిబాలుడి వంటి మనసున్న వ్యక్తి అని ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, ముఖ్యమంత్రికి వియ్యంకుడిగా, ప్రస్తుత శాసన సభ్యుడిగా ఇన్ని గొప్ప స్థాయిల్లో ఉన్నప్పటికీ, బాలకృష్ణ గారు తన పట్ల చూపిన ఆదరణ, ప్రేమ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని మురళీధర్ గౌడ్ పేర్కొన్నారు. ఆయనకు అసలు అలసట తెలియదని, దర్శకుడిని, కథను నమ్మాడంటే తనను తాను పూర్తిగా అంకితం చేసుకుంటారని తెలిపారు. ఇటీవల జరిగిన విజయోత్సవ సభలో బాలకృష్ణ గారు తనను ఆత్మీయంగా కౌగిలించుకుని, దసరా శుభాకాంక్షలు చెప్పిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ మురళీధర్ గౌడ్ మరోసారి భావోద్వేగానికి లోనయ్యారు. బాలకృష్ణ గారిని "దేవుడిచ్చిన కానుక"గా, "చీదీఖ (నందమూరి బాలకృష్ణ కానుక)"గా అభివర్ణించారు. ఈ విజయం తన జీవితంలో గొప్ప మలుపుగా భావిస్తున్నానని మురళీధర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.

# రాత్రికి రాత్రే ఐసీసీని షేక్ చేసిన వైభవ్ సూర్యవంశీ..




## - ఎన్నో స్థానంలో ఉన్నాడో తెలుసా?

**ఢిల్లీ :** జింబాబ్వే గడ్డపై భారత యువ జట్టు అదరగొట్టింది. హరారే వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా 3-0 తేడాతో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ సిరీస్ విజయంలో ముఖ్య భూమిక పోషించింది 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన తొలి సిరీస్‌లోనే తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే 50.33 సగటుతో 151 పరుగులు రాబట్టి ఏకంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన అతనికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారీ ప్రమోషన్ తెచ్చిపెట్టింది. రాత్రికి రాత్రే ఏకంగా 230 స్థానాలను అధిగమించి, తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా 48వ ర్యాంకుకు చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 536 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. చిన్న వయసులోనే ఇంతటి అద్భుత ప్రదర్శన చేసిన వైభవ్ భవిష్యత్తులో టీమిండియాకు పటిష్టమైన పునాదిగా మారతాడని క్రీడా విశ్లేషకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

నంబర్ వన్ స్థానంలో ఇషాన్.. విరాట్ రికార్డు బద్దలు

ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత డాషింగ్ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అగ్ర పీఠాన్ని సగర్వంగా అధిరోహించాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో 81 పరుగులతో చెలరేగిన కిషన్.. తన కెరీర్‌లోనే అత్యధికంగా 916 రేటింగ్ పాయింట్లను తాకాడు. సిరీస్ ముగిసే సమయానికి 910 పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక బ్యాటర్ సాధించిన మూడో అత్యుత్తమ రేటింగ్ ఇదే కావడం విశేషం. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్జాదా ఫర్హాన్ 848 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఫర్హాన్ కంటే ఇషాన్ కిషన్ చాలా ముందంజలో ఉన్నాడు.

హిట్‌మ్యాన్‌కు జోడీగా బుడ్డోడు.. సరికొత్త ఓపెనర్స్‌తో బరిలోకి..

ఇక్కడ ఇంకో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ సాధించిన అత్యుత్తమ రేటింగ్ పాయింట్ల రికార్డును ఇషాన్ కిషన్ చెరిపేశాడు. గతంలో సూర్యకుమార్ యాదవ్ 912 పాయింట్లు సాధించగా, విరాట్ కోహ్లీ 909 పాయింట్లతో నిలిచాడు. ఓవరాల్‌గా చూస్తే 931 పాయింట్లతో అభిషేక్ శర్మ తొలి స్థానంలో ఉండగా, ఇంగ్లాండ్ ఆటగాడు డేవిడ్ మలన్ 919 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి అత్యుత్తమ రికార్డు ఇషాన్ కిషన్ పేరిటే నమోదైంది.

దుమ్మురేపిన కుర్రాళ్లు.. బౌలింగ్‌లో బిష్ణోయ్ జంప్

బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లోనూ మన యువ ఆటగాళ్లు సత్తా చాటారు. జింబాబ్వే సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ రవి బిష్ణోయ్ ఐసీసీ టీ20 బౌలర్ల జాబితాలో ఏకంగా 31 స్థానాలు ఎగబాకి 41వ ర్యాంకుకు చేరుకున్నాడు. బ్యాటర్ల విభాగంలో తిలక్ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఆరో ర్యాంకులో నిలవగా, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఏడు స్థానాలు ఎగబాకి 24వ ర్యాంకును దక్కించుకున్నాడు. ప్రత్యర్థి జట్టు జింబాబ్వే ఆటగాళ్లలో ర్యాన్ బర్ల్ 85వ స్థానానికి చేరుకోగా, ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబాని బౌలర్ల జాబితాలో 26వ స్థానంలో నిలిచాడు.

వన్డేల్లో మళ్లీ శుభ్‌మన్ గిల్ రాజ్యంలోకి..

వన్డే ఫార్మాట్‌ను తీసుకుంటే భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తిరిగి నంబర్ వన్ కిరీటాన్ని కైవసం చేసుకున్నాడు. జనవరి నుంచి అగ్రస్థానంలో కొనసాగుతున్న న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్.. వెస్టిండీస్‌తో జరిగిన తాజా సిరీస్‌కు దూరం కావడంతో ఆ స్థానం నేరుగా గిల్ వశమైంది. అటు టెస్టుల్లో పాకిస్థాన్‌పై అద్భుత ప్రదర్శన చేసిన వెస్టిండీస్ ఆల్ రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ బౌలర్ల జాబితాలో 48వ ర్యాంకుకు, ఆల్ రౌండర్ల జాబితాలో 9వ స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌కే చెందిన బౌలర్ జేడెన్ సీల్స్ 24వ ర్యాంకుకు చేరుకోగా, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం తన 32వ టెస్ట్ హాఫ్ సెంచరీతో బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 15వ స్థానానికి చేరుకున్నాడు.

సొంతగడ్డపైనే కాకుండా విదేశీ పిచ్‌లపై కూడా యువ భారత ఆటగాళ్లు కనబరుస్తున్న ఈ అద్భుత తెగువ భవిష్యత్తు క్రికెట్‌కు శుభసూచకం. సీనియర్ల గైర్హాజరీలో కూడా ఏమాత్రం భయం లేకుండా ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్న ఈ యువతరం.. రాబోయే ఐసీసీ మెగా టోర్నీల్లో భారత్‌కు తిరుగులేని విజయాలు అందించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ప్రపంచ నెంబర్ 1 గా టీమిండియా ప్రిన్స్..



**ఢిల్లీ :** మొత్తానికి వన్డే, టీ20 ఫార్మాట్లలో భారత బ్యాటర్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే కీలక మ్యాచ్‌ల్లో శుభ్‌మన్ గిల్ తన నంబర్ వన్ ర్యాంకును ఎలా కాపాడుకుంటాడన్నది ఆసక్తికరంగా మారింది. కోహ్లీ, గిల్ మధ్య జరుగుతున్న ఈ అగ్రస్థాన పోరు అభిమానులకు సరికొత్త వినోదాన్ని పంచడం ఖాయం.టీమిండియా యువ సంచలనం శుభ్‌మన్ గిల్ మరోసారి సత్తా చాటాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టాడు. న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్‌ను వెనక్కి నెట్టి ఏకంగా నంబర్ వన్ స్థానాన్ని తన సొంతం చేసుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో తనదైన మార్క్ చూపిస్తున్న ఈ పంజాబ్ కుర్రాడు.. మున్ముందు అరుదైన రికార్డులపై కన్నేశాడు. అయితే, గిల్‌కు ఇప్పుడు ప్రత్యర్థి జట్ల బౌలర్ల నుంచి కాదు, సాక్షాత్తూ టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ నుంచే అసలైన ముప్పు పొంచి ఉంది.

కివీస్ స్టార్‌ను వెనక్కి నెట్టిన గిల్..

గత కొంతకాలంగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న శుభ్‌మన్ గిల్.. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో తన ప్రతాపం చూపించాడు. భారత బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారిన కివీస్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్‌ను పసివాడిలా పక్కకు నెట్టి అగ్రస్థానంలో దర్జాగా కూర్చున్నాడు. గడిచిన వారం ర్యాంకింగ్స్ లెక్కలను చూస్తే మిచెల్ కంటే గిల్ కేవలం ఒక్క రేటింగ్ పాయింట్ మాత్రమే వెనుకబడి ఉన్నాడు. అప్పుడు మిచెల్ అగ్రస్థానంలో కొనసాగాడు. కానీ ఈ వారం విడుదల చేసిన సరికొత్త ర్యాంకింగ్స్‌లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గిల్ ఏకంగా 7 పాయింట్ల ఆధిక్యం సాధించి అగ్ర పీఠాన్ని అధిరోహించాడు. ప్రస్తుతం గిల్ 801 రేటింగ్ పాయింట్లతో టాప్ పొజిషన్‌లో కొనసాగుతుండగా.. డారిల్ మిచెల్ 794 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. గిల్ ఇలా వన్డేల్లో నంబర్ వన్ కావడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా అతడు ఈ అద్భుతమైన ఘనతను సాధించాడు.

పరుగుల యంత్రం.. ప్రిన్స్ నుంచి కింగ్ దిశగా..

మైదానంలో గిల్ వరుసపెట్టి సాధిస్తున్న పరుగులే అతడిని ఈ అత్యున్నత శిఖరానికి చేర్చాయి. వన్డే ఫార్మాట్‌లో ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌ల్లోనే అతడు రెండు అర్ధ శతకాలు, ఒక అద్భుతమైన సెంచరీ నమోదు చేశాడు. ముఖ్యంగా పటిష్టమైన ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధికంగా 188 పరుగులు రాబట్టి తన సత్తా ఏంటో ప్రపంచానికి చాటాడు. ఈ ఏడాది గణాంకాలను గమనిస్తే.. గిల్ ఏకంగా 142 సగటుతో 426 పరుగులు సాధించాడు. ఇందులో 116.71 అద్భుతమైన స్ట్రైక్ రేట్ ఉండటం మరో విశేషం. ఇక అతని ఓవరాల్ వన్డే కెరీర్ చూస్తే.. 60.33 సగటుతో ఏకంగా 3379 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ రికార్డులను చూస్తుంటే.. క్రికెట్ ప్రపంచంలో 'ప్రిన్స్'గా పిలుచుకునే గిల్.. మెల్లగా 'కింగ్' రేంజ్‌కు ఎదుగుతున్నాడని క్రీడా విశ్లేషకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

విరాట్ కోహ్లీ నుంచి గట్టి పోటీ..!

ఇక ఈ ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్-4లో ఏకంగా ముగ్గురు భారత ఆటగాళ్లే ఉండటం మన క్రికెట్ అభిమానులకు గర్వకారణం. గిల్ నంబర్ వన్ స్థానంలో ఉంటే.. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 767 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అలాగే హిట్ మ్యాన్ రోహిత్ శర్మ 758 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక్కడే శుభ్‌మన్ గిల్‌కు అసలైన టెన్షన్ మొదలైంది. రాబోయే సిరీస్‌లలో గిల్ ఫామ్ ఏమాత్రం తగ్గినా, కోహ్లీ తనదైన శైలిలో రెచ్చిపోయి పరుగులు సాధించినా.. అగ్రస్థానం క్షణాల్లో చేతులు మారడం ఖాయం. కోహ్లీ ఇప్పటికే అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఏ చిన్న అవకాశం దొరికినా నంబర్ వన్ కుర్చీని లాక్కోవడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ ఇద్దరు బ్యాటింగ్ దిగ్గజాల మధ్య నడుస్తున్న ఈ ఆరోగ్యకరమైన పోటీ భారత అభిమానులకు మాత్రం కనులవిందుగా మారింది.

టీ20ల్లో సత్తా చాటుతున్న ఇషాన్ కిషన్..

వన్డేలతో పాటు టీ20 ర్యాంకింగ్స్‌లోనూ భారత ఆటగాళ్ల జోరు స్పష్టంగా కనిపిస్తోంది. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఏకంగా మొదటి స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. మరోవైపు ఇటీవల ముగిసిన జింబాబ్వే సిరీస్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ దారుణంగా విఫలమైన అభిషేక్ శర్మ.. ఒక స్థానం కిందకు పడిపోయాడు. ప్రస్తుతం అతను మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్జాదా ఫర్హాన్ అనూహ్యంగా రెండో స్థానంలో నిలిచాడు. ఇక జట్టు ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. భారత జట్టే ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తోంది. అటు వన్డేల్లో, ఇటు టీ20ల్లో భారత జట్టే నంబర్ వన్ స్థానంలో దర్జాగా కూర్చుంది. టెస్టుల్లో మాత్రం టీమిండియా నాలుగో స్థానంలో కొనసాగుతోంది.